E-KABURU E-PAPER
# ఈ-కబురు
@ekaburu.com
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
(తేదీ) 14-09-2025 (వారం) ఆదివారం
హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com




భూమి ఇస్తారా.. కోర్టుకు వస్తారా ?
» 3లో

## కావ్య మారన్ షాకింగ్ నిర్ణయం..! సన్‌రైజర్స్ టీమ్ కొత్త కెప్టెన్ అతడే?
» 6లో



## ఆ హీరో అత్యంత ప్రతిభావంతుడు.. కానీ, తగిన గుర్తింపు రాలేదు: జాన్వీకపూర్
» 5లో



## 'నేను చెప్పినట్లు చేయండి.. లేకుంటే' ట్రంప్ పోస్ట్ వైరల్
» 4 లో



## జీఎంకు నామినేట్.. హర్భజన్‌కు బీసీసీఐ
» 6లో



## శాంతి, సౌభాగ్యాలకు చిహ్నంగా మారుద్దాం



# మణిపూర్ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు
## హింసను వీడాలని గ్రూపులకు విజ్ఞప్తి
## ఘర్షణల తర్వాత తొలిసారిగా పర్యటన
## నిరాశ్రయ బాధితులకు ఓదార్పు

ఈకబురు, ఇంఫాల్, చురాచాంద్‌పూర్: ఘర్షణలతో చీలిపోయిన మణిపూర్‌ను శాంతి, సౌభాగ్యాలకు చిహ్నంగా మారుద్దామని ఆ రాష్ట్ర ప్రజలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. హింసను వీడాలని అక్కడి గ్రూపులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం మణిపూర్ ప్రజల వెంటే ఉంటుందని హామీ ఇచ్చారు. జాతుల ఘర్షణలతో అట్టుడికిన మణిపూర్‌లో తొలిసారిగా శనివారం ఆయన పర్యటించారు. మణిపూర్‌లో రూ.8,500 కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. పలువురు బాధితులను పరామర్శించారు. అనంతరం ఇంఫాల్‌తోపాటు కుకీల ఆధిపత్యమున్న చురాచాంద్‌పూర్‌లో జరిగిన

తరువాయి 2లో



# కృష్ణా జలాల్లో
## రాష్ట్ర వాటా సాధిస్తాం

- » ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపించాలి
- » 904 టీఎంసీలు కేటాయించేలా పట్టుబట్టాలి
- » నీటిపారుదల శాఖ నిపుణులు, న్యాయవాదులతో సీఎం రేవంత్‌రెడ్డి
- » నీటి వాటాల సాధనలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపణ

ఈ కబురు, హైదరాబాద్: "కృష్ణాలో నికర, మిగులు, వరద జలాల్లో ఏవైనా సరే... తెలంగాణకు చెందాల్సిన వాటాలో చుక్క నీటిని కూడా వదులుకునేది లేదు. మన రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన 904 టీఎంసీల వాటాను సాధించి తీరుతాం. ఇందుకోసం ట్రైబ్యునల్‌లో సమర్థ వాదనలు వినిపించడానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలి" అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అవసరమైన ఆధారాలన్నీ న్యాయనిపుణులకు అందించాలని ఇంజినీర్లు, అధికారులకు సూచించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని, రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు బలమైన వాదనలు వినిపించాలని న్యాయ నిపుణులకు సూచించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో దిల్లీలో కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ విచారణ జరగనుండగా తెలంగాణ తుది వాదనలు వినిపించనుంది. ఈ సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై శనివారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.

తరువాయి 2లో

# పగలు తరగతులు...
## రాత్రిఆల్ప్రాజోలం తయారీ

- » పాఠశాలలో మత్తుమందు తయారీ యూనిట్ గుట్టురట్టు
- » మత్తు మందును తీసుకెళ్తుండగా మాటువేసి పట్టుకున్న ఈగల్ టీం
- » రూ.50 లక్షల విలువైన ఆల్ప్రాజోలం స్వాధీనం
- » సికింద్రాబాద్‌లో మేధా హైస్కూల్ కరస్పాండెంట్ అరెస్ట్



ఈకబురు, హైదరాబాద్: విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలనే మత్తుమందు తయారీ ఫ్యాక్టరీగా మార్చేశారు. ఉదయం పాఠశాల తరగతులు నిర్వహిస్తూనే గుట్టుచప్పుడు కాకుండా రాత్రివేళల్లో ఆల్ప్రాజోలం అనే మత్తుపదార్థాన్ని తయారు చేస్తున్నారు. స్వయంగా పాఠశాల కరస్పాండెంటే ఈ దందాకు తెరతీయడం గమనార్హం. సికింద్రాబాద్‌లోని ఓల్డ్ బోయినపల్లిలో మేధా హైస్కూల్ కరస్పాండెంట్ మల్లేల జయప్రకాశ్‌గౌడ్ పాఠశాలలోనే ఆల్ప్రాజోలం తయారు చేస్తున్నట్టు అందిన సమాచారం మేరకు ఈగల్ (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) బృందం నిఘా పెట్టింది. శనివారం మధ్యాహ్నం జయప్రకాశ్‌గౌడ్ ఆల్ప్రాజోలంను కస్టమర్లకు విక్రయించేందుకు తీసుకెళ్తుండగా అప్పటికే మాటువేసి ఉన్న ఈగల్ బృందం అతడిని అదుపులోకి తీసుకుంది. అతడి వద్ద నుంచి 3.5 కిలోల ఆల్ప్రాజోలంను స్వాదీనం చేసుకున్నట్టు తెలిసింది. పాఠశాలలో తనిఖీ చేయగా.. రెండు గదుల్లో ఆల్ప్రాజోలం తయారీ పరికరాలు గుర్తించారు.

తరువాయి2లో



## గాంధీ ఆసుపత్రి బ్రాండింగ్‌పై కన్సల్టెన్సీ ఏర్పాటు

ఈ-కబురు, హైదరాబాద్: గాంధీ ఆసుపత్రి బ్రాండింగ్‌పై వైద్య ఆరోగ్య శాఖ దృష్టి సారించింది. ఈ మేరకు ఆసుపత్రిని కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దేందుకు, సంబంధిత డిజైన్లు రూపొందించేందుకు 'అనురాగ్' అనే ప్రైవేటు కన్సల్టెన్సీని ఏర్పాటుచేసింది. కన్సల్టెన్సీ ఆర్కిటెక్ట్‌లు తాజాగా ఆసుపత్రిని సందర్శించారు. బ్రాండింగ్ పనుల్లో భాగంగా మొదట ఆసుపత్రిలోని ఓపీ విభాగాలను ఆధునికీకరించనున్నారు. మరో పది రోజుల్లో డిజైన్లు పూర్తి చేసి, అంచనా వ్యయం రూపొందించి పనులు చేపడతామని అధికారులు వెల్లడించారు.

తరువాయి2లో

# ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి

తరువాయి 2లో



## » గద్వాల గర్జన' సభలో కేటీఆర్ సవాల్

ఈకబురు, గద్వాల కలెక్టరేట్, న్యూస్‌టుడే: పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డికి భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సవాల్ విసిరారు. ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్‌లో చేరి, తాము ఇంకా భారత రాష్ట్ర సమితిలో ఉన్నామంటున్నారంటే వారిని ఏమనాలో తెలియడం లేదన్నారు. ప్రభుత్వంలోని చాలామంది మంత్రులు అవినీతిలో కూరుకుపోయారని విమర్శించారు. గ్రూప్1 ఉద్యోగాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. శనివారం గద్వాల తేరు మైదానంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 'గద్వాల గర్జన' పేరుతో నిర్వహించిన బహిరంగసభలో కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రంలో మరో 9 నెలల్లో ఉప ఎన్నికలు రాబోతున్నాయని జోస్యం చెప్పారు.

# గాజాలో ఆగని మృత్యు ఘోష



» 2లో

### సమయానికి యూరియా వేయకుంటే పంట పోయినట్టే
# అన్నదాతల్లో ఆందోళన



- » క్యూలో ఘర్షణలు పెరగడంతో క్విక్ రియాక్ట్ టీంల పహారా, పోలీసు స్టేషన్లలో రైతులకు యూరియా టోకెన్లు
- » కామారెడ్డి, మెదక్, కరీంనగర్, నల్లగొండ జిల్లాల్లో కొరత తీవ్రం
- » వరి పొట్ట దశకు రావడంతో అన్నదాతల్లో ఆందోళన
- » సమయానికి యూరియా వేయకుంటే పంట పోయినట్టే
- » 9.91 ఎల్ఎంటీకి ఇప్పటివరకు 7 ఎల్ఎంటీ మాత్రమే రాక

తరువాయి 2లో



## గ్రూప్1పై సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలి: మాజీ మంత్రి హరీశ్‌రావు

తరువాయి2లో

## చైనాపై 100 శాతం సుంకాలు విధిస్తా: ట్రంప్



» 3లో

మొదటి పేజీ తరువాయి

# పగలు తరగతులు... రాత్రి ఆల్ఫ్రాజోలం తయారీ



శనివారం మధ్యాహ్నం జయప్రకాశ్‌గౌడ్ ఆల్ఫ్రాజోలంను కస్టమర్లకు విక్రయించేందుకు తీసుకెళ్తుండగా అప్పటికే మాటువేసి ఉన్న ఈగల్ బృందం అతడిని అదుపులోకి తీసుకుంది. అతడి వద్ద నుంచి 3.5 కిలోల ఆల్ఫ్రాజోలంను స్వాదీనం చేసుకున్నట్టు తెలిసింది. పాఠశాలలో తనిఖీ చేయగా.. రెండు గదుల్లో ఆల్ప్రాజోలం తయారీ పరికరాలు గుర్తించారు. ఈ సోదాల్లో తయారీలో ఉన్న 4.3 కిలోల ఆల్ఫ్రాజోలం, రూ.20 లక్షల నగదు స్వాదీనం చేసుకున్నారు. జయప్రకాశ్‌గౌడ్‌కు సహకరిస్తున్న ఓల్డ్ బోయినపల్లి గంగపుత్ర కాలనీకి చెందిన గౌటె మురళీసాయి, బోయినపల్లి హస్మత్‌పేటకు చెందిన పెంటమోల్ ఉదయ్ సాయిని అరెస్టు చేశారు. పట్టుబడిన ఆల్ప్రాజోలం విలువ బహిరంగ మార్కెట్‌లో రూ. 50 లక్షల వరకు ఉంటుందని తెలిసింది. ఓల్డ్ బోయినపల్లిలో.. బీటెక్ డిస్‌కంటిన్యూ చేసిన జయప్రకాశ్‌గౌడ్ హైదరాబాద్ ఓల్డ్ బోయినపల్లిలో ఒక భవనాన్ని అద్దెకు తీసుకుని తొమ్మిదేళ్లుగా మేధ హైస్కూల్ నడుపుతున్నాడు. పాఠశాల కరస్పాండెంట్‌గా పనిచేస్తూనే మత్తుపదార్థాల తయారీ దందాకు తెరతీశాడు. వనపర్తి ప్రాంతానికి చెందిన జయప్రకాశ్... మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో కల్లు దుకాణాలకు ఆల్ఫ్రాజోలం సరఫరా చేయడం ప్రారంభించాడు. ఆల్ప్రాజోలం తయారీ ఫార్ములాను ఒకరి నుంచి నేర్చుకున్న తర్వాత తానే స్వయంగా తయారీ ప్రారంభించాడు. ఇందుకు తాను నడుపుతున్న పాఠశాల అయితే ఎవరికీ అనుమానం రాదన్న ఉద్దేశంతో ఇక్కడే రెండు పెద్ద గదుల్లో ఆల్ఫ్రాజోలం తయారీ మొదలుపెట్టాడు. అవసరమైన కెమికల్స్. ఇతర పదార్థాలను రాత్రి సమయాల్లో తెచ్చేవాడు. ఉదయం పాఠశాల నడిచే సమయంలో ఆ రెండు గదులకు తాళం వేసి ఉంచేవాడు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అంతా వెళ్లిన తర్వాత ఆల్ఫ్రాజోలం తయారీ మొదలుపెట్టేవాడు. ఈ విషయం పాఠశాల సిబ్బందికి, ఇతరులకు తెలియకుండా పాఠశాలతో సంబంధం లేని మురళీసాయి, ఉదయ్ సాయిలను తనతోపాటు చేర్చుకున్నాడు. గత ఆరు నెలలుగా ఇక్కడ ఆల్ఫ్రాజోలం తయారు చేస్తున్నట్టు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ వ్యవహారం వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా..? ఈ ఆల్ఫ్రాజోలంను ఇతర రాష్ట్రాల్లోనూ విక్రయిస్తున్నారా? అన్న కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

## గాంధీ ఆసుపత్రి బ్రాండింగ్‌పై కన్సల్టెన్సీ ఏర్పాటు




ఈ మేరకు ఆసుపత్రిని కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దేందుకు, సంబంధిత డిజైన్లు రూపొందించేందుకు 'అనురాగ్' అనే ప్రైవేటు కన్సల్టెన్సీని ఏర్పాటుచేసింది. కన్సల్టెన్సీ ఆర్కిటెక్ట్‌లు తాజాగా ఆసుపత్రిని సందర్శించారు. బ్రాండింగ్ పనుల్లో భాగంగా మొదట ఆసుపత్రిలోని ఓపీ విభాగాలను ఆధునికీకరించనున్నారు. మరో పది రోజుల్లో డిజైన్లు పూర్తి చేసి, అంచనా వ్యయం రూపొందించి పనులు చేపడతామని అధికారులు వెల్లడించారు.

రంగుల దీపాలే దారి చూపేలా..: గాంధీ బ్రాండింగ్‌లో భాగంగా.. రోగులు అయోమయానికి గురికాకుండా రంగుల దీపాలే వారికి దారి చూపించేలా కలర్ కోడింగ్‌ను ఏర్పాటుచేయనున్నారు. ఉదాహరణకు సర్జరీ విభాగంలోకి వెళ్లేందుకు ఒక రంగుతో ఉన్న విద్యుత్తు దీపాలు రూట్‌మ్యాప్‌లా పనిచేస్తాయి. గాంధీ తర్వాత దశల వారీగా రాష్ట్రంలో సుమారు 120 సర్కారు ఆసుపత్రులకు బ్రాండింగ్ చేయనున్నారు.

మొదటి పేజీ తరువాయి

# కృష్ణా జలాల్లో రాష్ట్ర వాటా సాధిస్తాం



ఇందుకోసం ట్రైబ్యునల్‌లో సమర్థ వాదనలు వినిపించడానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలి'' అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అవసరమైన ఆధారాలన్నీ న్యాయనిపుణులకు అందించాలని ఇంజినీర్లు, అధికారులకు సూచించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని, రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు బలమైన వాదనలు వినిపించాలని న్యాయ నిపుణులకు సూచించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో దిల్లీలో కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ విచారణ జరగనుండగా తెలంగాణ తుది వాదనలు వినిపించనుంది. ఈ సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై శనివారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ అంజద్ హుస్సేన్, సీఎంవో కార్యదర్శి మాణిక్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ...

"కృష్ణా జలాల్లో తెలంగాణకు ఇంతకాలం జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేయాలి. రాష్ట్ర సాగు, తాగునీటి అవసరాలతోపాటు మెట్ట, కరవు ప్రాంతాలైన ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప వేరే గత్యంతరం లేదనే విషయాన్ని ట్రైబ్యునల్ దృష్టికి బలంగా తీసుకెళ్లాలి.

నదీజలాల వాటాల పంపిణీ, సహజ న్యాయసూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడిన తెలంగాణకు కృష్ణాలో 904 టీఎంసీల నీళ్లు రావాల్సి ఉంది. అందుకనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలి. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణాపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించతలపెట్టిన, అసంపూర్తిగా ఉన్న, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రైబ్యునల్ ముందుంచాలి.

పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన న్యాయమైన వాటాలను సాధించకపోగా... ఏపీకి 512 టీఎంసీలను కట్టబెట్టి, 299 టీఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసింది.

పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ నాటి ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. ఈ నిర్లక్ష్య, ఉదాసీన వైఖరి కారణంగా ఏపీ కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోయిన విషయాన్ని ట్రైబ్యునల్‌కు వివరించాలి. ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోలేదు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి



ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్‌లో చేరి, తాము ఇంకా భారత రాష్ట్ర సమితిలో ఉన్నామంటున్నారంటే వారిని ఏమనాలో తెలియడం లేదన్నారు. ప్రభుత్వంలోని చాలామంది మంత్రులు అవినీతిలో కూరుకుపోయారని విమర్శించారు. గ్రూప్1 ఉద్యోగాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. శనివారం గద్వాల తేరు మైదానంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 'గద్వాల గర్జన' పేరుతో నిర్వహించిన బహిరంగసభలో కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రంలో మరో 9 నెలల్లో ఉప ఎన్నికలు రాబోతున్నాయని జోస్యం చెప్పారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు ఆగ్రహంతో ఉందన్న విషయాన్ని సీఎం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. తలసరి ఆదాయంలో ప్రథమస్థానంలో ఉన్న తెలంగాణను దివాలా తీయించారని ఆవేదన వ్యక్తం చేశారు. అసత్యాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి తాను భారత రాష్ట్ర సమితిలో ఉన్నానని ఉదయం చెబుతారు.. సాయంత్రానికి సీఎం దగ్గరుంటారని ఎద్దేవా చేశారు. గద్వాలలో భారత రాష్ట్ర సమితి హయాంలో నిర్మించిన రెండు పడక గదుల గృహాలను ముగ్గురు మంత్రులు ఇందిరమ్మ ఇళ్లంటూ ఇటీవల పంపిణీ చేశారన్నారు. అవి ఎవరి హయాంలో నిర్మించారో మీకు తెలుసని ప్రజలకు కేటీఆర్ గుర్తుచేశారు.

# గ్రూప్1పై సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలి: మాజీ మంత్రి హరీశ్‌రావు



ఈకబురు, హైదరాబాద్, సిద్దిపేట టౌన్, గ్రూప్1 పరీక్షల నిర్వహణలో జరిగిన అక్రమాలపై బాధ్యులను తేల్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పరీక్షల విషయంలో నిజంగా తప్పు చేయకపోతే సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణ విషయంలో హైకోర్టు మొట్టికాయలు వేసినా తీరు మారడం లేదన్నారు. సిద్దిపేటలోని విపంచి కళానిలయంలో హరీశ్‌రావు ఆధ్వర్యంలో ఓ ప్రైవేటు కంపెనీ సౌజన్యంతో శనివారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుద్యోగులనుద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌లో ఇచ్చిన తేదీల్లో ఒక్క నోటిఫికేషన్ కూడా వేయలేదన్నారు. జాబ్ క్యాలెండర్ జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మారిందని, ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పి.. ఇప్పటివరకు కేవలం 10 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారని మండిపడ్డారు. రైతులు నేరస్థులుగా కనిపిస్తున్నారా..? కామారెడ్డి జిల్లాలో రైతులను ఠాణాకు తరలించడాన్ని తెలంగాణ సమాజం గమనిస్తోందని, దేశానికి అన్నం పెట్టే రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి నేరస్థులుగా కనిపిస్తున్నారా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. యూరియా బస్తాల కోసం రైతులు పొలాలను వదిలి పోలీస్‌స్టేషన్లకు వెళ్లి పడిగాపులు కాసే దుస్థితిని తెచ్చారని ధ్వజమెత్తారు. స్వరాష్ట్ర కాంక్షను సకలజనుల సమ్మె పేరిట ప్రపంచానికి చాటిచెప్పిన మహోజ్వల ఘట్టం సరిగ్గా 14 ఏళ్ల క్రితం ఇదేరోజు(ఈనెల 13)న మొదలై 42 రోజుల పాటు సాగిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేసీఆర్ పిలుపుతో యావత్ తెలంగాణ ప్రజలు సమ్మె ప్రారంభించి.. సింహాలై గర్జించిన రోజు అని గుర్తుచేసుకున్నారు.

# శాంతి, సౌభాగ్యాలకు చిహ్నంగా మారుద్దాం



హింసను వీడాలని అక్కడి గ్రూపులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం మణిపుర్ ప్రజల వెంటే ఉంటుందని హామీ ఇచ్చారు. జాతుల ఘర్షణలతో అట్టుడికిన మణిపుర్‌లో తొలిసారిగా శనివారం ఆయన పర్యటించారు. మణిపుర్‌లో రూ.8,500 కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. పలువురు బాధితులను పరామర్శించారు. అనంతరం ఇంఫాల్‌తోపాటు కుకీల ఆధిపత్యమున్న చురాచాంద్‌పుర్‌లో జరిగిన బహిరంగసభల్లో మాట్లాడారు. 'ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపం మణిపుర్. దురదృష్టవశాత్తూ హింసవల్ల అందమైన రాష్ట్రంపై మరక పడింది. కొద్దిసేపటి కిందటే సహాయక శిబిరంలో బాధితులతో మాట్లాడా.

### బాధితులతో భేటీ

ఘర్షణల కారణంగా నిరాశ్రయులైన మైతేయ్, కుకీ ప్రజలతో ఇంఫాల్‌లోని చారిత్రక కంగ్లా కోట కాంప్లెక్స్‌లో, చురాచాంద్‌పుర్‌లోని పీస్ గ్రౌండ్‌లో ప్రధాని భేటీ అయ్యారు. రాష్ట్రంలో శాంతితోపాటు సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి వివరించారు. శరణార్థ శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి ప్రధానికి కానుకగా ఇచ్చింది.

### మిజోరంలో పర్యటన

మిజోరాంలో శనివారం పర్యటించిన మోదీ, రూ.8,070 కోట్లతో నిర్మించిన బైరాబి సైరాంగ్ రైల్వే లైన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 51 కి.మీ. పొడవైన ఈ కారిడార్ మిజోరాంను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తుంది. 153 వంతెనలు, 45 సొరంగాలు ఈ లైన్‌లో ఉన్నాయి. లెంగ్‌పుయ్ విమానాశ్రయానికి మోదీ చేరుకున్నారు. ఆయిజోల్‌లో లమ్మువల్ మైదానంలో జరిగే సభలో ఆయన ప్రసంగించాల్సి ఉంది. అయితే ప్రతికూల వాతావరణం కారణంగా ఆయన విమానాశ్రయం నుంచే వర్చువల్‌గా ప్రాజెక్టులను ప్రారంభించారు. ఆయిజోల్‌దిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్, సైరాంగ్, గువాహటి, కోల్‌కతా మధ్య మరో 2 రైళ్లను మోదీ ప్రారంభించారు.



వారితో మాట్లాడిన తర్వాత మణిపుర్‌లో సరికొత్త సూర్యోదయం చూస్తానన్న ఆశ, నమ్మకం కలిగాయి. అభివృద్ధికి శాంతి అత్యంత ముఖ్యం. గత 11 ఏళ్లలో ఈశాన్యంలో ఎన్నో ఘర్షణలను, వివాదాలను పరిష్కరించాం. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకుని అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నారు. ఇటీవల అనేక గ్రూపులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి శాంతి స్థాపన దిశగా సాగుతోంది. అన్ని గ్రూపులు.. శాంతి మార్గంలోకి వచ్చి కలలను సాకారం చేసుకోవాలి' అని మోదీ పేర్కొన్నారు. కొండ, లోయ ప్రాంతాల్లోని ప్రజల మధ్య నమ్మకమనే గట్టి వారధిని నిర్మించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. మదర్ ఇండియాకు మణిపుర్ రత్నం లాంటిదని, ఏ విధమైనా హింసనైనా ఖండించాల్సిందేనని స్పష్టం చేశారు.

### అన్ని రకాలుగా సాయం

హింస కారణంగా ఇళ్లు కోల్పోయిన వారి కోసం 7,000 ఇళ్లను నిర్మించేందుకు సహకరిస్తామని ప్రధాని తెలిపారు. ఇటీవలే రూ.3,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించామని, రూ.500 కోట్లను నిరాశ్రయులైన వారికోసం ఇవ్వనున్నామని వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్దాల తర్వాతా మణిపుర్‌లోని కొండ ప్రాంతంలో ఒక్క వైద్య కళాశాలా ఉండేది కాదని, తాము అధికారంలోకి వచ్చాక చురాచాంద్‌పుర్‌లో ఏర్పాటు చేశామని వివరించారు.

### మోదీకి ఘన స్వాగతం

మోదీ ఇంఫాల్ చేరుకున్న సమయంలో జోరు వాన కురిసింది. ఇంఫాల్ నుంచి చురాచాంద్‌పుర్‌కు ఆయన రోడ్డు మార్గంలోనే ప్రయాణించారు. హెలికాప్టర్‌కు వాతావరణం అనుకూలించలేదు. దారి పొడవునా ప్రజలు నిల్చుని ఆయనకు ఘన స్వాగతం పలికారు. చురాచాంద్‌పుర్‌లో తనకు లభించిన ప్రేమ జీవితాంతం మర్చిపోనని ప్రధాని వ్యాఖ్యానించారు. ఇంఫాల్‌లో ప్రధాని పర్యటన సందర్భంగా కాంగ్రెస్ యువజన విభాగంతోపాటు మణిపుర్ పీపుల్స్ పార్టీ (ఎంపీపీ) నిరసన తెలిపాయి. ఆయన పర్యటనను రాజకీయ ఎత్తుగడగా విమర్శించాయి.

# భూమి ఇస్తారా.. కోర్టుకు వస్తారా ?

ఈకబురు, హైదరాబాద్, సిద్దిపేట టౌన్, గ్రూప్1 పరీక్షల నిర్వహణలో జరిగిన అక్రమాలపై బాధ్యులను తేల్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పరీక్షల విషయంలో నిజంగా తప్పు చేయకపోతే సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణ విషయంలో హైకోర్టు మొట్టికాయలు వేసినా తీరు మారడం లేదన్నారు. సిద్దిపేటలోని విపంచి కళానిలయంలో హరీశ్‌రావు ఆధ్వర్యంలో ఓ ప్రైవేటు కంపెనీ సౌజన్యంతో శనివారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుద్యోగులనుద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌లో ఇచ్చిన తేదీల్లో ఒక్క నోటిఫికేషన్ కూడా వేయలేదన్నారు. జాబ్ క్యాలెండర్ జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మారిందని, ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పి.. ఇప్పటివరకు కేవలం 10 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారని మండిపడ్డారు. రైతులు నేరస్థులుగా కనిపిస్తున్నారా..?

కామారెడ్డి జిల్లాలో రైతులను ఠాణాకు తరలించడాన్ని తెలంగాణ సమాజం గమనిస్తోందని, దేశానికి అన్నం పెట్టే రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి నేరస్థులుగా కనిపిస్తున్నారా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. యూరియా బస్తాల కోసం రైతులు పొలాలను వదిలి పోలీస్‌స్టేషన్లకు వెళ్లి పడిగాపులు కాసే దుస్థితిని తెచ్చారని ధ్వజమెత్తారు.

స్వరాష్ట్ర కాంక్షను సకలజనుల సమ్మె పేరిట ప్రపంచానికి చాటిచెప్పిన మహోజ్వల ఘట్టం సరిగ్గా 14 ఏళ్ల క్రితం ఇదేరోజు(ఈనెల 13)న మొదలై 42 రోజుల పాటు సాగిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేసీఆర్ పిలుపుతో యావత్ తెలంగాణ ప్రజలు సమ్మె ప్రారంభించి.. సింహాలై గర్జించిన రోజు అని గుర్తుచేసుకున్నారు.



# చైనాపై 100 శాతం సుంకాలు విధిస్తా: ట్రంప్



ఈ-కబురు, వాషింగ్టన్: నాటో దేశాలన్నీ రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం పిలుపునిచ్చారు. దాంతోపాటు రష్యన్ పెట్రోలియం కొంటున్న చైనాపై 50 నుంచి 100 శాతం సుంకాలు విధిస్తానని కూడా ట్రంప్ సంకేతం పంపారు. భారీస్థాయిలో డ్రాగన్‌పై సుంకాలు విధిస్తేనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నిలిచిపోతుందని తాను విశ్వసిస్తున్నట్లు ప్రకటించారు. కొన్ని నాటో దేశాలు ఇప్పటికీ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటం దిగ్భ్రాంతికి గురిచేస్తోందని ట్రంప్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. యుద్ధాన్ని నిలువరించేందుకు కావాల్సిన నిబద్ధత కొన్ని నాటో దేశాల్లో 100 శాతం కన్నా ఎంతో తక్కువగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

# సాగర్ అన్ని గేట్ల నుంచి నీటి విడుదల

ఈ-కబురు,నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టు(అమ్రాబాద్), న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద వస్తుండటంతో ఎన్నెస్పీ అధికారులు డ్యాం నుంచి అన్ని (26) గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శనివారం సాయంత్రం 5 గంటలకు అందిన సమాచారం ప్రకారం...శ్రీశైలం నుంచి 2,60,844 క్యూసెక్కుల నీరు జలాశయానికి వస్తోంది. సాగర్ నుంచి 26 గేట్లను 5 అడుగుల మేరకు ఎత్తి 2,09,508 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 9,019, ఎడమ కాల్వ ద్వారా 6,325, ప్రధాన విద్యుత్తు కేంద్రం ద్వారా 33,292, ఎస్సెల్బీసీ ద్వారా 2,400, వరద కాల్వ ద్వారా 300 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయ నీటిమట్టం ప్రస్తుతం 589.60 అడుగుల వద్ద ఉంది. ఇది 310.8498 టీఎంసీలకు సమానం.

'శ్రీశైలం' ఏడు గేట్లు ఎత్తివేత

ఎగువ నుంచి వరద ఉద్ధృతి కొనసాగుతుండటంతో శ్రీశైలం జలాశయం ప్రాజెక్టు 7 క్రస్ట్ గేట్లను 10 అడుగులు మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. జూరాల నుంచి 1,62,610, సుంకేసుల నుంచి 61,306, హంద్రి నుంచి 250 క్యూసెక్కుల ప్రవాహం వచ్చి చేరుతోంది. విద్యుదుత్పత్తి నిమిత్తం ఏడు గేట్ల ద్వారా 1,93,634 క్యూసెక్కులు, కుడి ఎడమ జలవిద్యుత్ కేంద్రాల ద్వారా 66,280 క్యూసెక్కుల ప్రవాహాన్ని దిగువన నాగార్జునసాగర్ జలాశయానికి విడుదల చేశారు. శనివారం సాయంత్రం 6 గంటలకు జలాశయంలో నీటిమట్టం 884.10 అడుగుల వద్ద ఉంది. 210.5133 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.



# చట్టసభల్లో చర్చలు నిర్మాణాత్మకంగా జరగాలి



ఈ-కబురు, హైదరాబాద్: బెంగళూరులో జరుగుతున్న 11వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్(సీపీఏ) ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్‌లో శనివారం రాష్ట్రం నుంచి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాశ్, శాసనసభ కార్యదర్శి నరసింహాచార్యులు పాల్గొన్నారు. సీపీఏ సమావేశాల్లో చర్చల సందర్భంగా "ప్రజల నమ్మకాన్ని పెంపొందించడానికి చట్టసభలు కృషి చేయడం, ప్రజా ఆకాంక్షలను నెరవేర్చడం" అనే అంశంపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ.. "ప్రజాస్వామ్యంలో చట్టసభలు ప్రజలకు దేవాలయాలు. ఇక్కడ జరిగే చర్చలు ప్రజల ఆకాంక్షలకు ప్రతీక. చర్చలు నిర్మాణాత్మకంగా జరగాలి. రాష్ట్రంలో శాసనసభ సమావేశాలు అర్ధరాత్రి వరకు జరిగాయి. ప్రతి శాసనసభలో సంవత్సరంలో విధిగా ఎన్ని రోజుల సమావేశాలు జరగాలనేది నిర్ణయించాలి. నూతన సభ్యులకు అవగాహన, శిక్షణ తరగతులను నిర్వహించాలి" అని సూచించారు.

# భాజపాలో భారత రాష్ట్ర సమితి మానసికంగా

ఈకబురు,హైదరాబాద్: తెలంగాణలో కేసీఆర్ కుటుంబ రాజకీయ శకం ముగిసిందని, భాజపాలో భారత రాష్ట్ర సమితి మానసికంగా విలీనమైందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. కాళేశ్వరం విషయంలో సీబీఐ విచారణ నుంచి తప్పించుకోవడానికి భాజపాతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకుందని, అందుకే ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉందని ఆరోపించారు. శనివారం గాంధీభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి అధ్యక్షతన ఇందిరాభవన్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడారు. 'మోదీ మెప్పు పొంది కాళేశ్వరం విచారణ నుంచి తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా కేటీఆర్, హరీశ్‌రావులు రాహుల్‌గాంధీని విమర్శిస్తున్నారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో తేలుస్తామని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు అన్నారు. మరిన్ని రోజులైనా ఎందుకు మౌనంగా ఉన్నారు? పార్టీ ఫిరాయింపుల అంశం స్పీకర్ పరిధిలో ఉంటుంది. కాంగ్రెస్‌లో యువతకు అవకాశాలు రావడానికి రాహుల్‌గాంధీనే కారణం. ఆయన ప్రధానమంత్రి కావడమే ఎజెండాగా యువజన కాంగ్రెస్ పని చేయాలి' అని మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. ఆయా సమావేశాల్లో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, నాయకులు కోట నీలిమ, రోహిన్‌రెడ్డి, సామ రాంమోహన్‌రెడ్డి, సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గాజాలో ఆగని మృత్యుఘోష



ఈ-కబురు, గాజాసిటీపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. శుక్రవారం రాత్రి నుంచి ఆ దేశ సైన్యం ఐడీఎఫ్ నిర్వహించిన దాడుల్లో 32 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. ఇందులో 12 మంది చిన్నారులే. గత కొన్ని రోజులుగా గాజాలోని బహుళ అంతస్తుల భవనాలపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తూ వాటిని నేలమట్టం చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ భవనాలపై హమాస్ నిఘా పరికరాలను ఉంచిందన్నది టెల్ అవీవ్ ఆరోపణ. ఇప్పటికే గాజా సిటీని ఖాళీ చేయమని అక్కడి పౌరులకు ఐడీఎఫ్ హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటివరకు దాదాపు 2,50,000 మంది గాజా సిటీని వీడినట్లు టెల్ అవీవ్ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు యెమెన్‌లోని హూతీ తిరుగుబాటుదారులు ఇజ్రాయెల్‌పై హైపర్ సోనిక్ బాలిస్టిక్ క్షిపణి ప్రయోగించారు. దీంతో టెల్ అవీవ్‌లో కొంతసేపు సైరన్లు మోగాయి. అయితే ఈ క్షిపణిని తాము విజయవంతంగా నిరోధించినట్లు ఐడీఎఫ్ తెలిపింది. లెబనాన్‌లోని పాలస్తీనా శరణార్థులు ఐదు ట్రక్కుల్లో ఆయుధాలను శనివారం ఆ దేశ సైన్యానికి అప్పగించారు. తమ దేశంలో ఉన్న హమాస్, హెచ్‌బొల్లా, ఇతర గ్రూపులు ఆయుధాలు అప్పగించాలని లెబనాన్ ప్రభుత్వం ఇటీవల ఆదేశించింది. దీనికి హమాస్, హెచ్‌బొల్లా అంగీకరించలేదు. పాలస్తీనా లిబరేషన్ అథారిటీ (పీఎల్‌వో) ఆమోదం తెలిపింది. ఈ మేరకు మే నెల నుంచి పాలస్తీనా శరణార్థులు లెబనాన్ సైన్యానికి ఆయుధాలు అప్పగిస్తున్నారు.

### సమయానికి యూరియా వేయకుంటే పంట పోయినట్టే
# అన్నదాతల్లో ఆందోళన

ఈకబురు,హైదరాబాద్: రాష్ట్రంలో యూరియా పంపిణీ పోలీసుల చేతుల్లోకి వెళ్తోంది. పంటల అదును దాటిపోతోందన్న బాధతో రైతు వేదికల ముందు యూరియా కోసం పడిగాపులు పడుతున్న రైతులు.. ఎలాగైనా యూరియా దక్కించుకోవాలన్న ఆశతో పరస్పరం దాడులకు దిగుతున్నారు. దీంతో చాలాచోట్ల రైతులను అదుపు చేసేందుకు సాయుధ పోలీసులను మోహరిస్తున్నారు. వ్యవసాయ సహకార సొసైటీలకు వస్తున్న యూరియా తక్కువగా ఉండటం, రైతులు అధిక సంఖ్యలో లైన్లలో వేచిచూస్తుండటంతో అధికారులు టోకెన్ల పంపిణీకి జంకుతున్నారు. ఆ బాధ్యతను కూడా పోలీసులకే అప్పగిస్తున్నారు.

తరుముతున్న కాలం..

రాష్ట్రంలో వానాకాలం వరి పంట చాలా జిల్లాల్లో పొట్టదశకు వచ్చింది. గింజ గట్టి పడేందుకు, మొక్కకు బలాన్నిచ్చేందుకు ఇప్పుడు యూరియా వాడకం అత్యవసరం. అదును తప్పితే యూరియా వేసినా ఉపయోగం ఉండదు. దీంతో రైతులు సొసైటీ ఆఫీసులు, యూరియా దుకాణాల ముందు రాత్రి పగలు పడిగాపులు పడుతున్నారు.

రాష్ట్రంలోని 500 రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ జరుపుతున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రకటించారు. దీంతో ఆయా క్లస్టర్ల పరిధిలోని గ్రామాల ప్రజలంతా ఉదయాన్నే రైతు వేదికల వద్దకు వచ్చి లైన్లల్లో నిలబడుతున్న దృశ్యాలు దాదాపు అన్ని జిల్లాల్లో కనిపిస్తున్నాయి. మరినాట్లు ముందుగా పడే ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మలిదశ యూరియా వాడకం కోసం రైతులు పడుతున్న పాట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి. 'అదును తప్పుతోంది.. ఒక్క బస్తా అయినా ఇప్పించండి'అని కామారెడ్డి, నిజామాబాద్, నల్లగొండ, కరీంనగర్, జగిత్యాల మొదలైన జిల్లాల రైతులు అధికారులను ప్రాధేయపడుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. యూరియా కొరత లేకుండా కేంద్రంతో మాట్లాడి తెప్పిస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రోజూ ప్రకటనలు ఇస్తున్నా.. వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి.

ఉన్నది 23 వేల మెట్రిక్ టన్నులే..

రాష్ట్రానికి కేంద్రం నుంచి వస్తున్న యూరియా ఏ రోజుకు ఆరోజే అన్నట్లుగా అయిపోతోంది. నిల్వ లేకుండా డిమాండ్‌కు అనుగుణంగా వ్యవసాయ శాఖ, మార్క్‌ఫెడ్ అధికారులు యూరియాను ఆయా జిల్లాల్లో డిమాండ్ అధికంగా ఉన్న మండలాలకు పంపిస్తున్నారు. రైల్వే వ్యాగన్ల ద్వారా ప్రతిరోజు 5 వేల టన్నులకు తగ్గకుండా యూరియాను కేంద్రం నుంచి తెప్పిస్తున్నా.. అది ఏమూలకు సరిపోవడం లేదు. శనివారం ఉదయం 10 గంటలకు రాష్ట్రంలో 23 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు మాత్రమే ఉన్నాయి.

అందులో సొసైటీల వద్ద 6 వేల మెట్రిక్ టన్నులు, ప్రైవేటు డీలర్ల వద్ద 7 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉంది. ఉదయం దుకాణాలు తెరిచిన వెంటనే టోకెన్ల ప్రకారం ఒక్కో రైతుకు ఒక బస్తా చొప్పున ఈ నిల్వల్లో 70 శాతం వరకు పంపిణీ చేసి, మిగతా నిల్వను మరుసటి రోజు కోసం దాచిపెడుతున్నారు. మార్క్‌ఫెడ్ గోదాముల్లో ఉన్న 10 వేల మెట్రిక్ టన్నులను ఆచితూచి పంపిస్తున్నారు. వీటికి తోడు ఆ రోజు వచ్చే రైల్వే వ్యాగన్ల లోడ్ మీదనే వ్యవసాయ శాఖ, మార్క్‌ఫెడ్ ఆధారపడుతోంది.

సరఫరా చేసింది 7 లక్షల టన్నులు..

రాష్ట్రంలో ఈ వానకాలం సీజన్‌లో ఇప్పటివరకు సరఫరా చేసిన యూరియా 7 లక్షల మెట్రిక్ టన్నులు. రాష్ట్రంలో ఈ సీజన్‌లో 1.31 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. 1.32 కోట్ల ఎకరాల్లో పంటలు సాగవుతాయని అంచనా వేయగా, ఒక లక్ష ఎకరాలు తక్కువగా అంచనాలో 98 శాతం మేర సాగయ్యాయి. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో సాగు విస్తీర్ణం ఉన్నది ఈ సీజన్‌లోనే. ఇందులో యూరియా అత్యధికంగా వినియోగించే వరి ఏకంగా వ్యవసాయ శాఖ అంచనాలకు మించి 104 శాతం సాగైంది.

65.52 లక్షల ఎకరాల్లో వరి పంట సాగుచేశారు. మొక్కజొన్న కూడా అంచనాకు మించి 122 శాతం.. అంటే 6.36 లక్షల ఎకరాల్లో సాగైంది. పత్తి 45.76 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఈ మూడు పంటలకే కాకుండా ఉద్యాన పంటలకు కూడా యూరియా వినియోగం అధికంగా ఉండడంతో రైతులకు ఈ పరిస్థితి తలెత్తింది. గత సంవత్సరం కన్నా దాదాపు 10 లక్షల ఎకరాలు పంటల విస్తీర్ణం పెరగ్గా, యూరియా కేటాయింపులు మాత్రం తగ్గాయి.

ఈ నెలాఖరు వరకు 9.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి రావాల్సి ఉండగా, ఇప్పటివరకు వచ్చింది 7 లక్షల మెట్రిక్ టన్నులే. కనీసం మరో 2 లక్షల మెట్రిక్ టన్నులు వెంటనే వస్తే తప్ప రైతులకు బాధలు తప్పవు. అదును తప్పిపోయిన తరువాత యూరియా వచ్చినా ఉపయోగం లేదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ నెల నుంచే యూరియా విక్రయంలో రేషన్ పద్ధతి పాటించేలా చేయడంలో విఫలమైన అధికార యంత్రాంగం.. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరిస్తోంది. దీంతో సామాన్య చిన్న, సన్నకారు రైతులు ఒక్కో యూరియా బస్తా కోసం పడిగాపులు పడుతున్నారు.



# 'నేను చెప్పినట్లు చేయండి.. లేకుంటే' ట్రంప్ పోస్ట్ వైరల్



డొనాల్ట్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి సంచలన ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. ఇప్పుడు తాజాగా.. నాటో దేశాలు రష్యా చమురు కొనుగోలును ఆపివేస్తే రష్యాఉక్రెయిన్ యుద్ధం ముగిసిపోతుందని అన్నారు. దీనికి సంబంధించిన ఒక పోస్ట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఇందులో రష్యా నుంచి పెట్రోలియం కొనుగోలు చేసినందుకు చైనాపై 50100 శాతం సుంకాలు విధిస్తామని పేర్కొన్నారు.

అన్ని నాటో దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం ఆపివేసినప్పుడు.. నేను రష్యాపై ప్రధాన ఆంక్షలు విధించడానికి సిద్ధంగా ఉన్నాను. నాటో సభ్యులు రష్యా చమురు కొనుగోలు చేయడం షాకింగ్‌గా ఉంది. యుద్ధంలో గెలవడానికి వారి నిబద్ధత 100% కంటే చాలా తక్కువగా ఉందని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో వెల్లడించారు.

రష్యా ఇంధనాన్ని ఎక్కువగా కొనుగోలు చేసే దేశం చైనా, తర్వాత స్థానంలో భారతదేశం ఉంది. నాటో సభ్యదేశమైన టర్కీ మూడవ స్థానంలో ఉంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే 32 దేశాల కూటమిలో హంగరీ, స్లోవేకియా కూడా ఉన్నాయని ట్రంప్ పేర్కొన్నారు.రష్యా చమురుపై నాటో నిషేధం, చైనాపై సుంకాలు ఇవన్నీ కూడా యుద్ధాన్ని ముగించడంలో గొప్ప సహాయకారిగా ఉంటాయి. చైనాకు రష్యాపై బలమైన నియంత్రణ, పట్టు ఉన్నాయి. తానూ విధిస్తున్న సుంకాలు ఆ పట్టును విచ్ఛిన్నం చేస్తాయని ట్రంప్ పేర్కొన్నారు. యుద్ధం జరగడానికి కారణం అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ అని అన్నారు.జో బైడెన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో.. నేను అధ్యక్షుడినై ఉండి ఉంటే, ఈ యుద్ధమే ప్రారంభమయ్యేది కాదు. ఇది బైడెన్, జెలెన్‌స్కీల యుద్ధం అని ట్రంప్ అన్నారు. నేను చెప్పినట్లుగా చేస్తే.. యుద్ధం త్వరగా ముగుస్తుంది, ఎన్నో ప్రాణాలు నిలబడతాయి. లేకపోతే.. మీరు నా సమయాన్ని, దేశ సమయాన్ని, శక్తిని, డబ్బును వృధా చేస్తున్నవారు అవుతారని ఆయన స్పష్టం చేశారు.

# క్వాలిటీ ఉంటే చాలు.. ఇల్లు కొనేందుకు సిద్ధం!

**విస్తీర్ణం తక్కువైనా నో ప్రాబ్లం**

**నాణ్యమైన నిర్మాణాలకే ప్రాధాన్యం**

**అందుబాటు గృహాలపై దృష్టి**

ఆధునిక సదుపాయాలు లేకపోయినా పర్వాలేదు.. ఆట స్థలాలకు స్థానం కల్పించకున్నా ఇబ్బంది లేదు.. విస్తీర్ణం తక్కువైనా నో ప్రాబ్లం.. అందుబాటు ధరతో పాటు నిర్మాణంలో నాణ్యత ఉంటే చాలు నగరంలో ఇల్లు కొనేందుకు చాలామంది సిద్ధంగా ఉన్నట్లు ఓ ప్రాపర్టీ పోర్టల్ సర్వే తెలిపింది. సామాన్య, మధ్యతరగతి కొనుగోలుదారులను దృష్టిలో పెట్టుకొని అందుబాటు ప్రాజెక్ట్‌లను నిర్మించాలని సూచించింది.మన దేశంలోని నగరాలు, పట్టణాల్లో సుమారు 3 కోట్ల దాకా ఇళ్లు అవసరమవుతాయి. దీంతో బడా డెవలపర్లూ అందుబాటు గృహాల వైపు దృష్టిసారించారు. ఆర్థిక మాంద్యం కారణంగా ప్రవాస భారతీయులు, ఐటీ ఉద్యోగుల కొనుగోళ్లు ఆశించిన స్థాయిలో లేవు. దీంతో తక్కువ విస్తీర్ణం కలిగిన ఇళ్లకు, స్థానిక కొనుగోలుదారులకు అందుబాటులో ఉండే ఇళ్లకు శ్రీకారం చుట్టారు.

నగరానికి చెందిన పలు నిర్మాణ సంస్థలు అందుబాటు ధరల్లో ఇళ్లను నిర్మించడం మొదలుపెట్టాయి. ఉప్పల్, కూకట్‌పల్లి, మియాపూర్, కొంపల్లి, శామీర్‌పేట వంటి పలు ప్రాంతాల్లో రూ.45 లక్షల్లోపు ఫ్లాట్లు కొనేవారు బోలెడుమంది ఉన్నారు. కానీ, ఈ తరహా నిర్మాణాలు చేపట్టేవారి సంఖ్య తక్కువగా ఉంది. నేటికీ హైదరాబాద్ నిర్మాణ రంగం ఐటీ ఉద్యోగుల కొనుగోళ్ల మీదే ఆధారపడి ఉంది. ఇతర నగరాలతో పోలిస్తే నగరంలో రేట్లు తక్కువగా ఉండటం. పెట్టుబడి కోణంలో ఆలోచించేవారు, స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవాలనుకునే వారు నగరం వైపు దృష్టిసారిస్తున్నారు.,



# ఫోన్‌పేకు రూ.21 లక్షల జరిమానా కారణం ఇదే..




నియమాలను ఉల్లంఘించిన బ్యాంకులపై కఠిన చర్యలు తీసుకుంటున్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI).. ఇప్పుడు ఫిన్‌టెక్ కంపెనీ ఫోన్‌పేకు భారీ జరిమానా విధించింది. 'ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్స్' (PPIs) కు సంబంధించిన కొన్ని నిబంధనలను పాటించనందుకు ఫోన్‌పే లిమిటెడ్‌కు 21 లక్షల రూపాయల జరిమానా విధించినట్లు ఆర్‌బీఐ స్పష్టం చేసింది.అక్టోబర్ 2023 నుంచి డిసెంబర్ 2024 వరకు కంపెనీ కార్యకలాపాలకు సంబంధించి సెంట్రల్ బ్యాంక్ చట్టబద్ధమైన తనిఖీ నిర్వహించినట్లు ఆర్‌బీఐ ఒక ప్రకటనలో తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆదేశాలను పాటించకపోవడం మాత్రమే కాకుండా.. ఈ విషయంలో సంబంధిత ఉత్తర ప్రత్యుత్తరాలను పాటించలేదని ఆర్‌బీఐ వెల్లడించింది. ఈ కారణంగానే ఫోన్‌పేకు నోటీస్ జారీ చేయడం జరిగిందని స్పష్టం చేసింది. జరిమానా విధించినప్పటికీ.. ఇది యూజర్లపై ఎటువంటి ప్రభావం చూడదని పేర్కొంది.

ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం.. ఫోన్‌పే వంటి అన్ని నాన్ బ్యాంకింగ్స్, ఎస్క్రో బ్యాలెన్స్‌లలో ఏదైనా లోటు ఉంటే వెంటనే రిజర్వ్ బ్యాంక్ పేమెంట్స్ & సెటిల్‌మెంట్ సిస్టమ్స్ విభాగానికి (DPSS) నివేదించాలి. ఎస్క్రో ఖాతా నిల్వలు.. రోజు చివరిలో వ్యాపారులకు చెల్లించాల్సిన బకాయి ఉన్న PPIల విలువ, చెల్లింపుల కంటే తక్కువగా ఉండకూడదని నిబంధనలు పేర్కొంటున్నాయి.పీపీఐ మార్గదర్శకాలను పాటించనందుకు.. రిజర్వ్ బ్యాంక్ ఫోన్‌పేకు 2019లో రూ. కోటి, 2020లో నియంత్రణ నిబంధనలను ఉల్లంఘించినందుకు రూ. 1.39 కోట్ల జరిమానా విధించింది. ఇప్పుడు మరోసారి రూ. 21 లక్షల జరిమానా విధించింది.

# బంగారం... ఎందాకా ఈ పయనం



**రూ.1.13 లక్షల స్థాయిలో 10 గ్రాముల ధర**

**దిక్కుతోచని స్థితిలో కొనుగోలుదారులు**

**ఆభరణాల క్రయవిక్రయాలపై ప్రభావం**

**అంతర్జాతీయ సమీకరణాలు మారితేనే తగ్గే అవకాశం**

**ఈనాడు బిజినెస్ బ్యూరో, హైదరాబాద్**

పసుపు వర్ణంలో ధగధగా మెరిసిపోయే బంగారాన్ని ఇష్టపడని వారెవరుంటారు? కానీ, దాని ధర చూస్తేనే షాక్ కొట్టినంత పనవుతోంది. బంగారం ధర రికార్డు స్థాయికి పెరగటంతో ఆభరణాలు కొనుగోలు చేయలేక సాధారణ మధ్యతరగతి వినియోగదారులు దిక్కుతోచని స్థితిని ఎదుర్కొంటున్నారు. విక్రయాలు తగ్గిపోయి నగల వ్యాపారులూ ఇబ్బందులు పడుతున్నారు. దేశీయ మార్కెట్లో 10 గ్రాముల బంగారం (24 క్యారెట్లు) ధర రూ.1.13 లక్షలకు మించిన విషయం విదితమే. 22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) రూ.లక్షను మించి ధర పలుకుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు (28.35 గ్రాములు) ధర రికార్డు స్థాయిలో 3,600 డాలర్లను మించింది. కొంతకాలం క్రితం 3,000 డాలర్లే అధిక ధర అనుకుంటే... సునాయాసంగా ఆ స్థాయిని అధిగమించింది. అనూహ్యంగా ఏడాదిలోనే 40 శాతానికి పైగా ధర పెరిగింది. గత ఆరు నెలలుగా 24 క్యారెట్ల బంగారం ధర (10 గ్రా) రూ.95,000 రూ.1,00,000 ఉన్నప్పుడు అదే ఎక్కువ అనుకున్నారు. ఏదో ఒక సమయంలో దిగివస్తుందని, రూ.80,000 రూ.85,000 మధ్యకు వచ్చినప్పుడు కొనుగోలు చేయొచ్చని ఎంతో మంది ఆశించారు. అలాంటి ఆశలను అడియాసలు చేస్తూ ధర మండిపోయింది. బంగారం తగ్గుతుందా లేక ఇంకా పెరుగుతుందా? ఏం చేస్తే మేలు అనే సందేహాలు వినియోగదారుల మదిని తొలుస్తున్నాయి. ముున్ముందు బంగారం కొనలేని పరిస్థితి ఎదురవుతుందేమోనని ఆందోళన చెందుతున్నారు.

**ఎన్నో కారణాలు**

అంతర్జాతీయ సమీకరణాలే బంగారం ధర పెరగటానికి ప్రధాన కారణం. కొవిడ్19 తర్వాత ధర పెరగటం మొదలైంది. రష్యా ఉక్రెయిన్ యుద్ధంతో ఈ పెరుగుదల వేగం పుంజుకుంది. మధ్యప్రాచ్యంలో అశాంతి, అంతర్జాతీయంగా ఆర్థిక వ్యవస్థల మందగమనం, ముడి చమురు ధరలో హెచ్చుతగ్గులు... బంగారం ధరకు ఊతం కల్పించాయి. అమెరికాలో వడ్డీ రేట్లు, సుంకాల విధింపు తదితర అంశాలూ తెరమీదకు వచ్చాయి. యూఎస్ ఆర్థిక వ్యవస్థ మీద విశ్వాసం సన్నగిల్లి యూఎస్ బాండ్ల నుంచి తమ సొమ్మును వివిధ దేశాలు వెనక్కి తీసుకోవటం ప్రారంభించాయి. ఇదే సమయంలో వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు గతంలో ఎన్నడూ లేనంత అధికంగా బంగారం కొంటున్నాయి. మరోపక్క, వివిధ దేశాల్లో గోల్డ్ ఈటీఎఫ్ (ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్) పథకాలు.. రిటెయిల్, సంస్థాగత మదుపరుల నుంచి పెద్దఎత్తున పెట్టుబడులు సమీకరిస్తున్నాయి. అనుకోకుండా గోల్డ్ ఈటీఎఫ్ పథకాల నుంచీ బంగారానికి గిరాకీ పెరిగిపోయింది. ఈ పరిస్థితుల్లో బంగారం ధర పెరగటమే కానీ, కిందకు దిగిరావటం లేదు.

**మదుపరులు ఏం చేయాలి?**

దీర్ఘకాలిక పెట్టుబడి పెట్టాలనే ఆలోచన ఉన్న మదుపరులు ధర బాగా తగ్గటం కోసం ఎదురుచూడకుండా వీలైనప్పుడు కొంచెం కొంచెం బంగారం కొనుగోలు చేయటం మేలని ఆర్థిక సలహాదారులు సూచిస్తున్నారు. ధర ఎక్కువగా ఉన్నప్పుడు స్వల్ప మొత్తాల్లో, తగ్గినప్పుడు ఎక్కువగా బంగారం కొనటం ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన వ్యూహం అవుతుందని తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ధరతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ తమ పెట్టుబడుల్లో కొంత సొమ్మును బంగారంపై పెట్టుబడికి కేటాయించటం మేలని పీఎల్ క్యాపిటల్ డైరెక్టర్ సందీప్ రాయ్‌చూర అభిప్రాయపడ్డారు. యూఎస్‌లో ద్రవ్యోల్బణం, ఉద్యోగాల సమాచారం స్వల్పకాలంలో బంగారం ధరను ప్రభావితం చేస్తాయని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ ఉపాధ్యక్షుడు జతీన్ త్రివేది వివరించారు. బంగారం ధర ఇప్పటికే బాగా పెరిగినప్పటికీ, ఇప్పటికిప్పుడు దిగివచ్చే సంకేతాలు లేవని పేర్కొన్నారు. వచ్చే కొంతకాలం పాటు ధర పైపైకి ఎగబాకుతుందని స్పష్టమవుతోంది. ధర బాగా తగ్గాలంటే అంతర్జాతీయంగా ఎన్నో మార్పులు రావాలి. అప్పటివరకూ బంగారం ధరల మంట కొనసాగుతూనే ఉంటుంది.

**ఇంకా పెరుగుతుందా?**

బంగారం ధర ఇప్పటికే అందనంత ఎత్తుకు చేరింది. స్వల్పకాలంలో ఇంకా ఎక్కువ పెరగటం కష్టమని పెట్టుబడి వ్యవహారాల నిపుణులు పేర్కొంటున్నారు. తక్కువ సమయంలోనే 24 క్యారెట్లు/ 10 గ్రాముల ధర రూ.1.5 లక్షలకు పెరిగినా ఆశ్చర్యం లేదనే అభిప్రాయమూ వినిపిస్తోంది. డీడాలరైజేషన్ ప్రయత్నాలు, ట్రంప్ సుంకాలూ బంగారం ధర కిందకు దిగిరాని పరిస్థితిని కల్పిస్తున్నాయని అంటున్నారు. ధర పెరగటానికి ప్రధాన కారణమే రష్యాఉక్రెయిన్ యుద్ధం అయినప్పుడు, అది ముగియకుండా ఎలా దిగివస్తుందనే ప్రశ్న తలెత్తుతోంది. తాజాగా జపాన్, ఫ్రాన్స్, నేపాల్ దేశాల్లో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలూ పసిడిపై ప్రభావం చూపుతున్నాయి. ధర తగ్గకపోగా స్వల్పకాలంలో ఇంకొంత పెరిగే వీలుందని విశ్లేషిస్తున్నారు. ఔన్సు బంగారం ధర 3,800 డాలర్ల వరకూ పెరిగి... ఆ తర్వాత కొంత దిగిరావచ్చని అంచనా వేస్తున్నారు.

# 2025 చివరి నాటికి లాంచ్ అయ్యే కొత్త కార్లు

**2025 ప్రారంభమై ఇప్పటికే ఎనిమిది నెలలు పూర్తయింది. ఇప్పటికే లెక్కకు మించిన కొత్త కార్లు, అప్డేటెడ్ కార్లు లాంచ్ అయ్యాయి. కాగా ఈ ఏడాది లాంచ్ కావడానికి మరికొన్ని కార్లు సిద్ధంగా ఉన్నాయి. కొత్త కారు కొనాలని ఎదురుచూస్తున్న వాళ్లకు.. అవి బహుశా మంచి ఎంపిక కావొచ్చు. జీఎస్టీ సంస్కరణలు కూడా ధరలను కొంత తగ్గేలా చేస్తాయి.**







2025 చివరి నాటికి దేశంలో లాంచ్ అయ్యే కార్లు
- మహీంద్రా థార్ ఫేస్‌లిఫ్ట్
- మారుతి విక్టోరిస్
- టాటా పంచ్ ఫేస్‌లిఫ్ట్
- కొత్త తరం హ్యుందాయ్ వెన్యూ
- టాటా సియెర్రా ఈవీ
- స్కోడా ఆక్టేవియా ఆర్ఎస్
- వోక్స్‌వ్యాగన్ టేరాన్

మారుతి సుజుకి కొత్త విక్టోరిస్.. ఇప్పటికే షోరూమ్‌లకు రావడం ప్రారంభించింది. కాగా దీని ధరలను ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. ఈ కారు లెవెల్ 2 ఏడీఏఎస్ ఫీచర్స్ కూడా పొందుతుంది. విక్టోరిస్ మూడు పవర్‌ట్రెయిన్ (పెట్రోల్ మైల్డ్ హైబ్రిడ్, స్ట్రాంగ్ హైబ్రిడ్, పెట్రోల్-CNG) ఎంపికలలో లభిస్తుంది.

టాటా పంచ్ ఫేస్‌లిఫ్ట్ కూడా అక్టోబర్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఇందులో చిన్న డిజైన్ మార్పులు, అప్డేటెడ్ ఫీచర్స్ ఉండనున్నాయి. నవంబర్‌లో టాటా సియెర్రా ఈవీ లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఇది హారియర్ ఈవీ మాదిరిగా ఉండనున్నట్లు సమాచారం. హ్యుందాయ్ కూడా కొత్త తరం వెన్యూ లాంచ్ చేయడానికి సిద్ధమవుతోంది.మహీంద్రా థార్ కూడా ఫేస్‌లిఫ్ట్ రూపంలో లాంచ్ కానుంది. ఇది థార్ రాక్స్ మాదిరిగానే.. అదే ఇంజిన్, గేర్‌బాక్స్ ఎంపికలను పొందుతుంది. స్కోడా తన పెర్ఫార్మెన్స్ సెడాన్ ఆక్టేవియా ఆర్ఎస్ లాంచ్ చేయనుంది. దీనిని కంపెనీ భారతదేశానికి దిగుమతి చేసుకుంటుంది. కాబట్టి దీని ధర రూ. 50 లక్షలు ఉండే అవకాశం ఉంది. వోక్స్‌వ్యాగన్ 2025 చివరి నాటికి టేరాన్ ప్రీమియం 7-సీటర్ లాంచ్ చేసే యోచనలో ఉంది.



# హోండా మోటార్‌సైకిల్ ప్రకటన: ఆ బైకులకు రీకాల్..



హోండా మోటార్‌సైకిల్ & స్కూటర్ ఇండియా 2019 & 2025 మధ్య తయారైన ఆఫ్రికా ట్విన్ మోటార్‌సైకిళ్లకు రీకాల్ ప్రకటించింది. ఎడమవైపు ఉన్న హ్యాండిల్‌బార్ స్విచ్‌లోని వైరింగ్‌లో సమస్యను పరిష్కరించడానికి కంపెనీ స్వచ్ఛందంగా ఈ ప్రకటన చేసింది.ఈ సమస్య హ్యాండిల్ బార్ లోపల ఉన్న హార్నెస్ వైర్ నుంచి వస్తుంది. ఇది సాధారణ స్టీరింగ్ కదలికల కారణంగా పదే పదే వంగి ఉంటుంది. కాలక్రమేణా.. ఇది వైర్ జాయింట్ల వద్ద ఎలక్ట్రిక్ సమస్యలకు దారితీస్తుంది. తద్వారా హారన్ పనిచేయకపోవచ్చని కంపెనీ గుర్తించింది. అంతే కాకుండా.. హెడ్‌లైట్‌ను లో బీమ్ నుంచి హై బీమ్‌కు మార్చడంలో కూడా ఇబ్బంది కలిగే అవకాశం ఉంది.2026 జనవరి చివరి వారం నుంచి.. భారతదేశంలోని అన్ని హోండా బిగ్‌వింగ్ డీలర్‌షిప్‌లు మీ బైక్ ఇప్పటికీ వారంటీలో ఉందా లేదా అనే దానితో సంబంధం లేకుండా సమస్యను పరిష్కరిస్తాయి. కస్టమర్లకు కంపెనీ కాల్స్ లేదా ఈమెయిల్స్ ద్వారా సమాచారం అందిస్తుంది. కాగా ఈ సమస్యను పరిష్కరించుకోవడానికి కస్టమర్లే డీలర్‌షిప్‌ను సందర్శించవచ్చు. భారతదేశంలో ఆఫ్రికా ట్విన్ కోసం హోండా రీకాల్ ప్రకటించడం ఇదే మొదటిసారి కాదు. నవంబర్ 2024 ప్రారంభంలో, ఫిబ్రవరి, అక్టోబర్ 2022 లలో కూడా ఈ బైకులకు కంపెనీ రీకాల్ ప్రకటించింది. ఇప్పుడు మరోసారి రీకాల్ జారీచేయడానికి సిద్ధమైంది. ఆఫ్రికా ట్విన్ 1,048 సీసీ ప్యారలల్ ట్విన్ ఇంజిన్‌ను కలిగి.. 100.5 bhp పవర్, 112 Nm టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఇది 6-స్పీడ్ మాన్యువల్ లేదా హోండా DCT ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఎంపికతో లభిస్తుంది.

## ఆ హీరో అత్యంత ప్రతిభావంతుడు.. కానీ, తగిన గుర్తింపు రాలేదు: జాన్వీకపూర్



జాన్వీకపూర్, ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హోమ్‌బౌండ్' . విడుదలకు ముందే ఎన్నో ఘనతలు సొంతం చేసుకుందీ చిత్రం. తాజాగా దీని గురించి జాన్వీకపూర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇషాన్ ఖట్టర్‌పై ప్రశంసలు కురిపించారు.

"ఇది గొప్ప కథ. అందుకే ఈ చిత్రం నా కెరీర్‌కు ఉపయోగపడుతుందా.. లేదా అని ఆలోచించకుండానే అంగీకరించాను. 'హోమ్‌బౌండ్' చిత్రీకరిస్తున్నప్పుడు ప్రతి సన్నివేశంపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. దీన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించినప్పుడు వచ్చిన ఆదరణ చూశాక ఆశ్చర్యపోయాం. ఇది ప్రేక్షకులపై ఎంత ప్రభావం చూపిందో మాకు అర్థమైంది. అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ సినిమా చేసినందుకు ప్రేక్షకులు నన్ను ట్రోల్ చేస్తారేమో అనే భావన నాకెప్పుడూ రాలేదు" అని జాన్వీకపూర్ అన్నారు.

ప్రపంచం కోరుకుంటోంది మహిళల నాయకత్వాన్నేఇక కేన్స్‌లో ఈ చిత్రానికి లభించిన స్పందన గురించి జాన్వీ మాట్లాడుతూ చిత్రబృందంలోని ప్రతిఒక్కరూ అంతర్జాతీయ గుర్తింపునకు అర్హులని అన్నారు. "ఇందులో ప్రధానపాత్రలో నటించిన ఇషాన్ దేశంలోని ప్రతిభావంతులైన నటులలో ఒకడు. కానీ, అతడికి భారతీయ సినిమాలో ఇప్పటి వరకూ సరైన గుర్తింపు రాలేదు. కేన్స్ వేదికపై ఇషాన్‌ను చూడడం, ప్రపంచం అతడి నటనను ప్రశంసించడం చూసి నేనెంతో ఆనందించా. కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అర్థమైంది" అని చెప్పారు.

ఇద్దరు స్నేహితుల మధ్య అనుబంధం నేపథ్యంలో రూపొందిన చిత్రం 'హోమ్‌బౌండ్'. ప్రముఖ దర్శకుడు నీరజ్ ఘైవాన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో జాన్వీ కపూర్, ఇషాన్ ఖట్టర్, విశాల్ జెత్వా కీలక పాత్రలు పోషించారు. కేన్స్‌లో ప్రదర్శితమై విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ సినిమా ఇటీవల 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్‌మెల్‌బోర్న్'(ఐఎఫ్ఎఫ్ఎం) లో ఉత్తమ చిత్రంతో పాటు ఉత్తమ దర్శకుడిగా నీరజ్ ఘైవాన్ పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు.

## మీరు నా కుటుంబాన్ని నిలబెట్టారు.. మంచు మనోజ్ ఎమోషనల్ స్పీచ్



తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన 'మిరాయ్ భారీ విజయాన్ని అందుకుంది. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో కనిపించిన ఈ సినిమా తొలిరోజు రూ.27 కోట్లు వసూలు చేసింది ఈ నేపథ్యంలో చిత్రబృందం సక్సెస్ మీట్ నిర్వహించింది. అందులో మనోజ్ మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. తనను నమ్మిన దర్శక నిర్మాతలకు రుణపడి ఉంటానన్నారు.

"ఈరోజు ఎంతో ఆనందంగా ఉంది. 12 ఏళ్ల తర్వాత సక్సెస్‌తో నా ఫోన్ మోగుతూనే ఉంది. అభినందనలు వస్తున్నప్పటికీ నాకు ఇదంతా కలలా ఉంది. ఈ కథలో నన్ను భాగం చేసినందుకు కార్తిక్‌కు జన్మంతా రుణపడి ఉంటాను. ఇంతకుముందు నేను ఎక్కడికి వెళ్లినా 'అన్నా సినిమా ఎప్పుడు తీస్తావు. కమ్‌బ్యాక్ ఎప్పుడు?' అని అందరూ అడిగేవారు. త్వరలోనే వస్తాను అని చెప్పేవాడిని. వాళ్లతో బయటకు ధైర్యంగా మాట్లాడినా.. లోపల తెలియని భయం ఉండేది. చాలా సినిమాలు చివరి నిమిషంలో క్యాన్సిల్ అయ్యాయి. ఒకటి అనుకుంటే మరోటి అయ్యేది. అలాంటి టైమ్‌లో కార్తిక్ నన్ను నమ్మడం నా అదృష్టం. మీరు నన్ను మాత్రమే నిలబెట్టలేదు.. నాతో పాటు నా కుటుంబాన్ని కూడా నిలబెట్టారు" అని దర్శకుడు కార్తిక్‌కు మంచు మనోజ్ థాంక్స్ చెప్పారు.

జరిగిందొకటి.. చూపిందొకటి.. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసుపై స్పందించిన మంచు లక్ష్మి

తన పిల్లల విషయంలో ఎప్పుడూ భయం ఉండేదని మనోజ్ తెలిపారు. "నేను పెరిగి నట్లు నా పిల్లల్ని పెంచగలనా అని ఎప్పుడూ భయపడుతూ ఉండేవాడిని. ఆ భయాన్ని కార్తిక్ తీసేశారు. నిర్మాత కూడా ఎంతో ధైర్యంగా దీన్ని పూర్తిచేశారు. 'మనోజ్‌తో సినిమా వద్దు' అని ఆయనకు ఎంతోమంది చెప్పి ఉంటారు. అవేవీ వినకుండా విశ్వ ప్రసాద్ దీన్ని నిర్మించారు. 'మిరాయ్' వీఎఫ్ఎక్స్ టీమ్ తెలుగు సినిమా గర్వపడేలా చేసింది. ముఖ్యంగా ఒక విషయం చెప్పాలి. ప్రతి ఇంట్లో నుంచి మనోజ్ గెలవాలి అని కోరుకున్న వారందరికీ పేరుపేరునా పాదాభివందనం. నామీద నమ్మకం పెట్టుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు. ఇకపై వరుస సినిమాలు చేస్తూ మీ అందరినీ అలరిస్తాను" అని మనోజ్ తెలిపారు. ఇక మిరాయ్‌లో మహావీర్ లామా పాత్రలో మనోజ్ అందరినీ ఆకట్టుకుంటున్నారు.

## నాగచైతన్య విడుదల చేసిన 'బ్యూటీ' ట్రైలర్ చూశారా?

అంకిత్ కొయ్య నీలఖి పాత్రా జంటగా నటించిన సినిమా 'బ్యూటీ' నరేశ్, వాసుకీ ఆనంద్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాని సెప్టెంబరు 19న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా శనివారం చిత్ర ట్రైలర్‌ను కథానాయకుడు నాగచైతన్య విడుదల చేశారు. చిత్ర బృందానికి శుభాకాంక్షలు చెప్పారు. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన 'బ్యూటీ'ని దర్శకుడు మారుతీ టీమ్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. ఈ వీడియో చూశారా: "మిరాయ్' విజయం.. తల్లితో కలిసి సంబరాలు చేసుకున్న మనోజ్




## మహావతార్ నరసింహ' 50 డేస్.. డిలీటెడ్ సీన్ చూశారా!



చిన్న యానిమేటెడ్ సినిమాగా ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది 'మహావతార్ నరసింహ'. ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చి 50 రోజులైన సందర్భంగా నిర్మాణ సంస్థ డిలీటెడ్ సీన్ వీడియోను పంచుకుంది. 50 రోజులైనా ఇంకా 200కు పైగా థియేటర్‌లలో ఈ సినిమా ఆడుతోందని తెలిపింది. ఇప్పటి వరకూ 'మహావతార్ నరసింహ' రూ.300కోట్లు వసూళ్లు చేసిన విషయం తెలిసిందే.

## డిలీట్ చేస్తున్నాను.. సోషల్ మీడియాకు గుడ్‌బై చెప్పిన ఐశ్వర్య



మలయాళ నటి ఐశ్వర్య లక్ష్మి సోషల్‌మీడియాకు గుడ్‌బై చెప్పేసింది. ఇకనుంచి తాను ఎలాంటి పోస్ట్‌లు. అభిప్రాయాలను తన ఖాతాలో పోస్ట్ చేయనని చెప్పింది. మలయాళంలో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఐశ్వర్య.. తెలుగులోనూ 'గాడ్సే', 'అమ్ము' తదితర చిత్రాల్లో నటించింది. థగ్ లైఫ్, మామన్, కింగ్ ఆఫ్ కొత్త, మట్టి కుస్తీ, పొన్నియన్ సెల్వన్-2 వంటి చిత్రాలతో ఆమె పాపులర్ అయింది. ప్రస్తుతం సాయిధరమ్ తేజ్‌తో సంబరాల ఏటి గట్టు చిత్రంలో ఆమె నటిస్తుంది.

సోషల్‌మీడియాకు దూరంగా ఉండబోతున్నట్లు ఐశ్వర్య లక్ష్మి ఇలా చెప్పకొచ్చింది. 'ప్రస్తుతం సినిమా అనే ఆటలో నేను ఉండాలంటే సోషల్ మీడియా చాలా ముఖ్యం. ఈ మాటకు నేను ఏకీభవిస్తున్నాను. ముఖ్యంగా చిత్ర పరిశ్రమ స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుంటే.., కాలానికి అనుగుణంగా మారడం అవసరమని నేను భావించాను. ఈ క్రమంలోనే ఏదో విధంగా కొన్ని అంశాల్లో సోషల్‌మీడియా నాకు అనుకూలంగా ఉంటుందని భావించాను. ఈ నిర్ణయమే అలవాటు పడేలా చేసింది. అయితే, అది నా పనిని పూర్తిగా డిస్ట్రబ్ చేసింది. నేను చేయాలనుకున్న పనులకు దూరం చేసింది. నాలోని దాగి ఉన్న నిజమైన ఆలోచనలను సోషల్‌మీడియా దోచుకుంది. నా చిన్న చిన్న ఆనందాన్ని కూడా దుఃఖంగా మార్చేసింది. నా భాషను, పదాలను దెబ్బతీసింది. నా బాల్య ఆనందాలన్నింటినీ తీసివేసింది. ఒక మహిళగా, సోషల్ మీడియా వల్ల వచ్చిన ఇబ్బందులను ఎదుర్కొనేందుకు చాలా కష్టపడ్డాను. ఇంటర్నెట్ కోరుకునే ఊహలకు తగ్గట్టుగా నేను జీవించలేకపోతున్నాను. ఈ రోజుల్లో ఇన్‌స్టాగ్రామ్ లేని వారిని ప్రజలు నెమ్మదిగా మరచిపోతారని నాకు తెలుసు.. కానీ, నేను ఆ సాహసం చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక నటిగా, మహిళగా, నేను సరైన నిర్ణయం ఎంచుకున్నట్లు అనుకుంటున్నాను.' అని ఆమె తెలిపింది.

నాలోని కళాకారిణిని, నాలో దాగిన అమాయకత్వం, వాస్తవికతను నిలుపుకోవడానికి నేను ఇంటర్నెట్‌కు పూర్తిగా దూరంగా ఉంటాను. నేను సరైన దారిలో వెళ్లాలనే ఈ నిర్ణయం తీసుకుంటున్నాను. దీని ద్వారా నా జీవితంలో మరింత బలమైన బంధాలు ఏర్పడుతాయనుకుంటున్నా.. ఎక్కువ సినిమాలలో నటించగలనని ఆశిస్తున్నాను. నేను మంచి సినిమాలు చేస్తూనే ఉంటా.. మునుపటిలాగా నన్ను ప్రేమతో గుర్తుపెట్టుకోండి. మర్చిపోకండి. ప్రేమతో మీ ఐశ్వర్య లక్ష్మి.' అంటూ షేర్ చేసింది.

# కావ్య మారన్ షాకింగ్ నిర్ణయం..! సన్‌రైజర్స్ టీమ్ కొత్త కెప్టెన్ అతడే?



సౌతాఫ్రికా టీ20 లీగ్ 2025-26 సీజన్‌కు ముందు కావ్య మారన్ జట్టు సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ కొత్త కెప్టెన్‌ను ప్రకటించేందుకు సిద్ధమైంది. తొలి సీజన్ నుంచి సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ కెప్టెన్‌గా వ్యవహరించిన ఐడెన్ మార్‌క్రమ్.. నాలుగో సీజన్‌కు ముందు తెగదెంపులు చేసుకున్నాడు.

వేలంలోకి వచ్చిన అతడిని రూ.7 కోట్ల భారీ ధరకు డర్బన్ సూపర్ జెయింట్స్ కొనుగోలు చేసింది. ఈ వేలంలో మార్‌క్రమ్‌ను తిరిగి దక్కించుకోవడానికి సన్‌రైజర్స్ రైట్ టు మ్యాచ్ (RTM) కార్డును ఉపయోగించింది. కానీ డర్బన్ భారీ ధర చెల్లించేందుకు సిద్ధం కావడంతో ఈస్టర్న్ కేప్ వెనక్కి తగ్గింది.

**కెప్టెన్‌గా ట్రిస్టన్ స్టబ్స్..**

కాగా సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ కొత్త కెప్టెన్‌గా 25 ఏళ్ల యువ ఆటగాడు, సౌతాఫ్రికా సూపర్ స్టార్ ట్రిస్టన్ స్టబ్స్ ఎంపిక దాదాపు ఖారైనట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని బ్యాటింగ్ కోచ్ రస్సెల్ డొమింగో ధ్రువీకరించాడు. ఇప్పటికే అతడి కెప్టెన్‌గా నియమిచేందుకు యాజమాన్యం సైతం అంగీకరించినట్లు డొమింగో తెలిపాడు.

రాబోయే రెండు సీజన్ల పాటు తమ కెప్టెన్‌గా స్టబ్స్ వ్యవహరించనున్నాడని అతడు తెలిపాడు. త్వరలోనే సన్‌రైజర్స్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది. అయితే జట్టులో సీనియర్లు క్వింటన్ డి కాక్, లూయిస్ గ్రెగొరీ, జానీ బెయిర్‌స్టో, మార్కో జాన్సెన్ వంటి ప్లేయర్లు ఉన్నా.. టీమ్ యాజమాన్యం స్టబ్స్ వైపు మొగ్గు చూపడం గమనార్హం.

సౌతాఫ్రికా టీ20 లీగ్ తొలి సీజన్ నుంచి సన్‌రైజర్స్‌తోనే స్టబ్స్ కొనసాగుతున్నాడు. మూడు సీజన్లలో అతను మొత్తం 723 పరుగులు సాధించాడు. అతడి స్ట్రైక్ రేట్ 140.11 పైగా ఉండడం విశేషం.

# అద్భుతానికి ఒక వికెట్ దూరంలో అర్‌ష్‌దీప్ 'స్వింగ్'!



టీమ్‌ఇండియా అమ్ములపొదిలో అద్భుత స్వింగ్ బౌలరైన అర్‌ష్‌దీప్ సింగ్ అద్భుతానికి కేవలం ఒక్క వికెట్ దూరంలో ఉన్నాడు. అతడు అంతర్జాతీయ క్రికెట్‌లో టీమ్‌ఇండియా తరపున టీ20ల్లో ఇప్పటి వరకు 99 వికెట్లు తీసుకున్నాడు. మరో వికెట్‌ను తీసుకుంటే పొట్టి ఫార్మాట్లో వంద వికెట్లు తన ఖాతాలో వేసుకున్న తొలి భారత బౌలర్‌గా నిలుస్తాడు. గత టీ20 వరల్డ్ కప్‌ను గెలుచుకున్న భారత జట్టులో సభ్యుడైన అతడు ఆ ఘనతను ఆసియా కప్‌లోనే సాధించే అవకాశముంది.

**చాహల్ రికార్డు బ్రేక్ చేసి..**

ఇప్పటి వరకు 63 టీ20 మ్యాచ్‌లు ఆడిన అర్‌ష్‌దీప్ సింగ్.. 8.30 ఎకానమీ, 18.3 యావరేజ్‌తో 99 వికెట్లు తీసుకున్నాడు. రెండు సార్లు నాలుగు వికెట్ల ప్రదర్శనా చేశాడు. ఈ సంవత్సరం ప్రారంభంలో జనవరిలో ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లోనే అతడు టీమ్‌ఇండియా తరపున అత్యధిక వికెట్లు తీసుకున్న బౌలర్‌గా నిలిచాడు. అంతకు ముందు ఈ రికార్డు యుజ్వేంద్ర చాహల్ పేరిట ఉండేది. అతడు 80 మ్యాచుల్లో 96 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లకు ముందు అర్‌ష్‌దీప్ ఖాతాలో 95 వికెట్లు ఉండేవి. ఈ సిరీస్‌లో అతడు నాలుగు వికెట్లు సాధించడంతో ప్రస్తుతం 99 వికెట్లతో కొనసాగుతున్నాడు.

**ఆసియా కప్.. ప్చ్.. అభిమానుల్లో ఏదీ ఆసక్తి!**

**మొదటి మ్యాచ్ ఆడి ఉంటే..**

ఆసియా కప్‌లో భాగంగా టీమ్‌ఇండియా తన మొదటి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా యూఏఈతో ఆడింది. అయితే ఈ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగడంతో అర్‌ష్‌దీప్ సింగ్‌కు స్థానం దక్కలేదు. అతడు ఆ మ్యాచ్ ఆడి ఉంటే.. ఈ పాటికే 100 వికెట్ల క్లబ్‌లో చేరి ఉండేవాడు. ఆదివారం (సెప్టెంబర్ 14) టీమ్‌ఇండియా, పాకిస్థాన్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో అర్‌ష్‌దీప్ సింగ్‌కు స్థానం దక్కితే.. తన వందో వికెట్‌ను పాకిస్థాన్ మీదే దక్కించుకునే అవకాశముంది. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అత్యధిక వికెట్ల రికార్డు మాత్రం న్యూజిలాండ్ బౌలర్ టిమ్ సౌథీ పేరు మీద ఉంది. అతడు 124 మ్యాచుల్లో 164 వికెట్లు తీశాడు. పాకిస్థాన్‌తో టీమ్‌ఇండియాకు జరిగే మ్యాచ్‌లో అర్‌ష్‌దీప్ సింగ్‌ను ఆడించాలని, రానున్న టీ20 వరల్డ్ కప్ నేపథ్యంలో అతడికి ఎక్కువ అవకాశాలివ్వాలని పలువురు క్రికెట్ విశ్లేషకులు, అభిమానులు టీమ్‌ఇండియా యాజమాన్యాన్ని కోరుతున్నారు.

**టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్లు**

**అర్‌ష్‌దీప్ సింగ్ - (99 వికెట్లు, 63 మ్యాచ్‌లు)**

**యుజ్వేంద్ర చాహల్ - (96 వికెట్లు, 80 మ్యాచ్‌లు)**

**భువనేశ్వర్ కుమార్ - (90 వికెట్లు, 87 మ్యాచ్‌లు)**

**హార్దిక్ పాండ్య - (94 వికెట్లు, 115 మ్యాచ్‌లు)**

**జస్‌ప్రీత్ బుమ్రా - (90 వికెట్లు, 71 మ్యాచ్‌లు)**

# ఆ బౌలర్‌ను ఆడించాల్సింది: రవిచంద్రన్ అశ్విన్



ఆసియా కప్‌లో భాగంగా భారత్ సెప్టెంబర్ 10న యూఏఈతో తన తొలి మ్యాచ్ ఆడింది. ఆ మ్యాచ్‌లో భారత జట్టులో అర్‌ష్‌దీప్ సింగ్ చోటు దక్కించుకోలేకపోయాడు. అతణ్ని ఆడించకపోవడం క్రికెట్ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. ఆ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా.. కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ స్పిన్ సేవలను వినియోగించుకుంది. ఈ నిర్ణయం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని, అర్‌ష్‌దీప్ సింగ్‌ను ఆడించి ఉండాల్సిందని.. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్‌లో అన్నాడు.

**ఆసియా కప్.. ప్చ్.. అభిమానుల్లో ఏదీ ఆసక్తి!**

'ఈ నిర్ణయం నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది. కానీ ఇది కొత్త విషయం కాదు! గౌతమ్ గంభీర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇదే కాంబినేషన్‌లో టీమ్‌ఇండియా బరిలోకి దిగుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ పిచ్‌లు డ్రైగా ఉన్నప్పుడు వాళ్లు సీమర్ కంటే కూడా స్పిన్నర్ల వైపే మొగ్గు చూపారు' అని అతడు అన్నాడు. అలాగే యూఏఈతో జరిగిన మ్యాచ్‌లోనూ అంత లోతైన బ్యాటింగ్ లైనప్ అవసరం ఏముందని అతడు ప్రశ్నించాడు. 'టీమ్‌ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్, టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ . వీరిద్దరూ బ్యాటింగ్ డెప్త్ వైపు మొగ్గు చూపుతున్నారు. యూఏఈతో మ్యాచ్లోనూ అదనపు బ్యాటర్ అవసరమా? శివమ్ దూబెను అయిదో బౌలర్‌గా ఉపయోగించాలా? నేనే అర్‌ష్‌దీప్‌ను అయితే గనక కచ్చితంగా నిరాశ చెందేవాణ్ని. అతడు చక్కగా రాణిస్తున్నాడు. కొంతకాలం క్రితం అతడు నంబర్ 1 టీ20 బౌలర్ కూడా. అలాగే టీమ్‌ఇండియా కైవసం చేసుకున్న టీ20 ప్రపంచకప్‌లోనూ అతడు బాగా రాణించాడు. అతణ్ని ఆడించి ఉంటే బాగుండేది. రానున్న టీ20 వరల్డ్ కప్‌లోనైనా అదనపు పేసర్‌ను జట్టులోకి తీసుకోవాలి' అని అశ్విన్ కోరాడు.

స్పిన్ మీద ఎక్కువగా ఆధారపడటం అన్ని సమయాల్లోనూ మంచిది కాదని అతడు సూచించాడు. 'టీమ్‌ఇండియా స్పిన్‌నే నమ్ముకోవడం చాలా ప్రమాదకరమవుతుందని నా అభిప్రాయం. అందుకే జట్టులో అదనపు సీమర్‌ను ఆడించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా రాత్రిపూట ఆడబోయే మ్యాచుల్లో ప్రస్తుత కాంబినేషన్ అన్నిసార్లూ సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. కచ్చితంగా అదనపు ఫాస్ట్ బౌలర్ అవసరం' అని రవిచంద్రన్ అశ్విన్ వెల్లడించాడు.

# ఆడించకపోవడాన్ని అతడు తప్పుబట్టాడు.

అర్షదీప్ సింగ్‌ను మొదటి మ్యాచ్‌లో కచ్చితంగా ఆడించాల్సింది. 20 ఓవర్ల మ్యాచ్‌లోనూ టీమ్‌ఇండియాకు ఎనిమిది మంది బ్యాటర్లు అవసరమా? ముఖ్యంగా పాకిస్థాన్‌తో మ్యాచ్లో అంతమంది బ్యాటర్లు ఎందుకు? నలుగురి కంటే ఎక్కువ మందికి బ్యాటింగ్ చేసేందుకు అసలు అవకాశం వస్తుందో.. లేదో.. కూడా మనకు తెలియదు. సమస్య ఏమిటంటే ప్రతిదీ స్పిన్ ఓరియెంటెడ్‌గా మారింది. మీడియం పేసర్లకు పిచ్ నుంచి సరైన మద్దతు లభించడం లేదు. పాకిస్థాన్ జట్టు కూడా స్పిన్‌కే ప్రాధాన్యం ఇస్తోంది' అని శ్రీకాంత్ తన యూట్యూబ్ ఛానెల్‌లో అన్నాడు.

**ఆసియా కప్.. ప్చ్.. అభిమానుల్లో ఏదీ ఆసక్తి!**

అలాగే టీమ్‌ఇండియా ఓపెనర్ అభిషేక్ శర్మ గురించి కూడా శ్రీకాంత్ విశ్లేషించాడు. 'అభిషేక్ శర్మ ఇంగ్లాండ్‌పై కూడా స్కోరు చేశాడు. కానీ మనం వేచి చూడాలి. నేను ఇంకా అతడి గురించి పెద్దగా హైప్ చేయను. అతడు అప్పడప్పుడు షార్ట్ బంతులకు క్యాచ్‌లు ఇచ్చి వెనుదిరుగుతున్నాడు. ఐపీఎల్‌లో కూడా అతడు ఇలాంటి బంతులకే స్క్వేర్ లెగ్‌లో రెండు లేదా మూడు సార్లు అవుటయ్యాడు. ఆదివారం జరగనున్న మ్యాచ్‌లో కూడా పాకిస్థాన్ అతడి శరీరాన్ని టార్గెట్ చేస్తూ బౌలింగ్ చేసే అవకాశముంది. కానీ అతడు మొదట్లో నిలదొక్కుకోగలిగితే, పాకిస్థాన్ బౌలింగ్‌పై అతడు పై చేయి సాధిస్తాడు' అని శ్రీకాంత్ ఆశాభావం వ్యక్తం చేశాడు.



ఆసియా కప్‌లో టీమ్‌ఇండియా, యూఏఈతో జరిగిన తన తొలి మ్యాచ్‌లో 13.1 ఓవర్లలో ప్రత్యర్థిని కేవలం 57 పరుగులకే ఆలౌట్ చేసింది, ఓపెనర్లు అలీషాన్ షరాఫు (22), కెప్టెన్ ముహమ్మద్ వసీం (19) మాత్రమే రెండంకెల స్కోరును సాధించారు. అనంతరం టీమ్‌ఇండియా బ్యాటింగ్‌కు దిగినప్పుడు అభిషేక్ శర్మ, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (Shubman Gill) మొదటి బంతి నుంచే విధ్వంసం సృష్టించారు. దీంతో భారత్.. ఒక వికెట్ కోల్పోయి, కేవలం 4.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది.




# జీఎంకు నామినేట్.. హర్భజన్‌కు బీసీసీఐ పోస్టు?



మరో రెండు వారాల్లో భారత క్రికెట్ బోర్డు సర్వసభ్య సమావేశం జరగనుంది. బీసీసీఐ అధ్యక్షుడిగా రోజర్ బిన్నీ స్థానంలో కొత్తవారిని ఎంపిక చేసే అవకాశం ఉంది. దీంతో ఆ పదవిలోకి మరోసారి మాజీ క్రికెటర్‌కే ఛాన్స్ వస్తుందని వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే సచిన్ తెందూల్కర్ పేరు రాగా.. ఆయన టీమ్ ఆ కథనాలను ఖండించింది. తాజాగా మాజీ క్రికెటర్లు కిరణ్ మోరె, హర్భజన్ సింగ్ పేర్లు వార్తల్లోకి వచ్చాయి. హర్భజన్ సింగ్‌కు బీసీసీఐ పోస్టు దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనేది క్రికెట్ వర్గాల మాట. దానికి పంజాబ్ క్రికెట్ బోర్డు తీసుకున్న నిర్ణయం కూడా బలం చేకూరుస్తోంది. ఏజీఎంలో తమ ప్రతినిధిగా హర్భజన్‌ను పంజాబ్ నామినేట్ చేసింది. పంజాబ్ తరఫున సర్వసభ్య సమావేశానికి హర్భజన్ హాజరవుతాడు. బీసీసీఐ మాజీ అధ్యక్షుడు, మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ కూడా బెంగాల్ క్రికెట్ సంఘం తరఫున ఏజీఎంలో పాల్గొంటాడు. ఒకవేళ హర్భజన్‌సింగ్‌కే బీసీసీఐ అధ్యక్ష పదవి లభిస్తే మరో వరల్డ్ కప్ విజేత జట్టు సభ్యుడికి ఛాన్స్ వచ్చినట్లు అవుతుంది. ఇంతకుముందు గంగూలీ, రోజర్ బిన్నీ కూడా ఇదే కోవలోకి వచ్చినవారే. హర్భజన్ 2007 టీ20 ప్రపంచ కప్, 2011 వన్డే ప్రపంచకప్ టీముల్లో సభ్యుడు.

**కిరణ్ మోరె కూడా..**

బీసీసీఐ అధ్యక్షుడిని నియమించేందుకు ఎలాంటి ఎన్నికలు నిర్వహించకూడదని బోర్డు భావిస్తోంది. రాష్ట్ర బోర్డులు ఏకగ్రీవంగా అధ్యక్షుడికి మద్దతు తెలిపేలా బీసీసీఐ చర్యలు చేపట్టింది. అందులోభాగంగా 63 ఏళ్ల భారత మాజీ ఆటగాడు కిరణ్ మోరె కూడా ఈ రేసులో ఉన్నారని వార్తలు వస్తున్నాయి. వెస్ట్ జోన్ నుంచి ఈసారి అధ్యక్షుడిగా అవకాశం దక్కనుంది. కిరణ్ మోరె సౌరాష్ట్రకు చెందిన మాజీ క్రికెటర్. ఆట నుంచి వీడ్కోలు పలికిన తర్వాత సెలక్షన్ కమిటీకి ఛైర్మన్‌గానూ వ్యవహరించారు. 2019లో యూఎస్ఏ క్రికెట్‌కు తాత్కాలిక కోచ్‌గానూ, డైరెక్టర్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు.

# ఇషా పసిడి గురి



నింగ్బో (చైనా): ప్రపంచ స్థాయిలో హైదరాబాదీ షూటర్ ఇషా సింగ్ మరోసారి సత్తా చాటింది. ప్రపంచకప్‌లో శనివారం మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో ఆమె స్వర్ణంతో మెరిసింది. క్వాలిఫికేషన్లో 578 పాయింట్లతో పదో స్థానంతో ఫైనల్‌కు వచ్చిన ఇషా.. తుదిపోరులో అదిరే ప్రదర్శన చేసింది. కీలక సమయాల్లో 10 పైన స్కోరు చేసి స్వర్ణానికి పోటీలో నిలిచింది. మొత్తంగా 242.6 పాయింట్లు స్కోరు చేసి స్థానిక ఫేవరెట్ యావో కిన్‌గ్జున్ (242.5)ను 0.1 తేడాతో వెనక్కి నెట్టింది. యెజిన్ (కొరియా, 220.7) మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఫైనల్ ఆరంభంలో ఆధిక్యంలో నిలిచిన రిథమ్ సంగ్వాన్ (179.2) అయిదో స్థానంతో సరిపెట్టుకుంది. ఇషా సాధించిన స్వర్ణమే ప్రస్తుత కప్‌లో భారత్‌కు తొలి పతకం కావడం విశేషం. "ప్రపంచకప్‌లో పసిడి గెలవడం చాలా సంతోషంగా ఉంది. ఈ ఏడాది తొలి లక్ష్యం నెరవేరింది. త్వరలో జరిగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌పై దృష్టి సారిస్తా" అని ఇషా తెలిపింది. పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్‌లో భావేష్ షెకావత్ నిరాశ పరిచాడు. క్వాలిఫికేషన్లో 575 పాయింట్లతో 22వ స్థానంలో నిలిచాడు. ప్రదీప్ సింగ్ (562).. 23వ స్థానాన్ని దక్కించుకున్నాడు.